కర్నూలు | నంద్యాల వార్త

4 ఫిబ్రవరి 2026 బుధవారం పేజీలు 4

సమన్వయంతో విధులు నిర్వర్తించండి : కమిషనర్

శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం అవ్వాలంటే సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని దేవదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ స్పష్టం చేశారు.ఫిబ్రవరి 8వ తేదీనుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే ప్రతి భక్తుడు కూడా పూర్తి సంతృప్తితో తిరిగివెళ్ళే విధంగా ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు. శ్రీభ్రమరాంబా అతిథిగృహంలో దేవస్థాన యూనిట్ అధికారుల మరియు పర్యవేక్షకులతో కమిషనరు వారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సమావేశంలో ముందుగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు విభాగాలవారిగా చేపట్టిన ఆయా ఉత్సవాల ఏర్పాట్లను కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనరు వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు జిల్లా యంత్రాంగం వారి సహాయ సహకారాలతో ఆయా ఏర్పాట్లన్నింటిని పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.ఇప్పటికే రూపొందించుకున్న ప్రణాళికలను అనుసరించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు.ఈ సంవత్సరం భక్తులరద్దీ అధికంగా ఉండేఅవకాశం ఉందన్నారు.ముఖ్యంగా క్యూలైన్స్ కూడా దృఢంగా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.క్షేత్రంలో మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధం నిర్వహణ పట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. అదేవిధంగా శౌచాలయాల శుభ్రతపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. శౌచాలయాల శుభ్రత పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా పర్యవేక్షకస్థాయి అధికారిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

రతనాల సీమగా తీర్చిదిద్దడం..
కూటమితోనే.. సాధ్యం..!

- : ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రాయలసీమ అభివృద్ధికి మొండి చెయ్యి
- : శ్రీశైలం నియోజకవర్గం లో వైసీపీ పాలనలో సిద్దాపురం చెరువు అడవి
- : రైతులకు ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడమే కూటమి ఆశయం
- : సిద్దాపురం చెరువు నుంచి 28వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం
- : శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఆత్మకూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :
రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా రాయలసీమ ప్రాజెక్టులు అన్నిటిని అభివృద్ధి చేస్తూ రాయలసీమను రతనాల సీమగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వం ఆశయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని చెరువు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియతో కలిసి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేశారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాయలసీమ ప్రాజెక్టులన్ని నిర్వీర్యం చేస్తూ తమ పాలన కొనసాగించారని ధ్వజమెత్తారు రైతు సమస్యలు, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తూ వైసీపీ పాలనలో రాయలసీమకు రావలసిన నీటి వాటాల లెక్కలపై మౌనం ఎందుకు పాటించాడని మీడియా సమక్షంలో వైసీపీ పాలకులను సూటిగా ప్రశ్నించారు శ్రీశైలం నియోజకవర్గం లో సిద్దాపురం చెరువును అడవిని తలపించే విధంగా నిలిచిందని గుర్తు చేశారు రైతుల పట్ల చిన్నచూపు చూపిస్తూ మళ్లీ ప్రజల్లో కపట ప్రేమతో రాయలసీమ ప్రాజెక్టుల పర్యవేక్షణ అంటూ వైసీపీ నేతలు చేస్తున్న మాటలకు ప్రజలు నమ్మి మోసపోవద్దని మరోసారి ప్రజలకు గుర్తు చేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో సిద్దాపురం చెరువు నుంచి చివరి ఆయకట్టు వరకు 28 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ఆశయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చెప్పారు వైసీపీ పాలనలో రాయలసీమ లిఫ్ట్ పాపం జగన్ మోహన్ రెడ్డిదే అనుమతులు లేకుండానే మట్టి పనులు చేసి రూ.900 కోట్లు కొల్లగొట్టారని అనుమతులు లేక 2020వ సం.లో ఎన్జీటీ ఆదేశాలతో పనులు నిలిపివేసి రూ.100 కోట్లు జరిమాన కట్టి ప్రాజెక్ట్ ను గాలికి వదిలేశారని, ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ రెడ్డి సీమ ప్రాజెక్టులకు కేవలం రూ.2 వేల కోట్లే ఖర్చు పెట్టారని ఎమ్మెల్యే అన్నారు.

• వివరాలు 2లో

రైతు బజార్‌లో.. రైతు బేజార్..!

- సి. క్యాంపు రైతు బజార్‌లో నిత్యం సమస్యలు
- దళారుల దందాతో రైతులకు స్థలం లేక అగచాట్లు
- రహదారుల మూసివేతతో వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు

కర్నూలు సి. క్యాంపు రైతు బజార్ లో నిత్యం సమస్యల గూడుగా మారింది. రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతు బజార్ ఇప్పుడు దళారుల అడ్డాగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పి.జి.ఆర్.ఎస్ లో జిల్లా కలెక్టర్ కు రైతుల నుంచి వినతుల వెల్లువ ఆగటం లేదు. కలెక్టరుకు అర్జీ ఇచ్చామని, ఈ సందర్భంగా కొంతమంది రైతులు తెలిపారు. ప్రధానంగా దళారుల దందా కారణంగా అసలైన రైతులకు స్థలం దొరకక తీవ్ర అవస్థలు పడుతున్నారు. దళారులను ఎదిరించి మాట్లాడే పరిస్థితి లేక, రైతులు సర్దుకుపోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :
పడిదెంపాడు, భూపాల్‌నగర్ కు చెందిన కొందరు రైతులు ఈ దౌర్జన్యాలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి రావడం, పరిస్థితుల తీవ్రతను చాటుతోంది. రైతులు ఎస్టేట్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా, సమస్య తాత్కాలికంగా మాత్రమే సద్దుమణుగుతోందని, పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదని సురేసు, దానియేలు రామేశ్వరమ్మ, మద్దిలేటి, హనుమంతు, వెంకటేశ్వర్లు, నరసింహుడు, రాయుడు అనే రైతులు తమ ఆవేదనను జిల్లా కలెక్టర్ కు అర్జీ ద్వారా తెలియపరిచారు. పోలీసులు రైతు బజార్‌కు వచ్చి దళారులను బయటకు పంపిన సందర్భాలు ఉన్నప్పటికీ, కొద్ది గంటల్లోనే మళ్లీ వారు లోపలికి వచ్చి వ్యాపారం చేస్తూ రైతులను బెదిరింపులకు గురిచేస్తు, దాడి చేసిన సందర్భాలు కూడా ఉన్నాయని వాపోయారు. దీని వల్ల రైతులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందని అంటున్నారు. రైతు బజార్‌లో రైతులకు జారీ చేసిన ఐడెంటిటీ కార్డులు ఉన్నవారినే అనుమతిస్తే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని రైతులు సూచిస్తున్నారు. ఐడీ కార్డులు లేని దళారులు పెద్ద మొత్తంలో సరుకును బయటి నుంచి తెచ్చి అమ్ముతుండటంతో, నిజమైన రైతులు తమ కొద్దిపాటి కూరగాయలు కూడా అమ్ముకోలేని దుస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇదిలా ఉండగా, రైతు బజార్‌కు వెళ్లే ప్రధాన రహదారి నుండి రైతు బజార్లోకి..

• వివరాలు 2లో

సమస్య ఉంటే ముందుగానే తెలుపండి

: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.

ఆదోని ఫిబ్రవరి 03 ప్రభాతవార్త.
పట్టాదారు పాస్ పుస్తకంలో ఏవైనా పేర్లు భూ సమస్య ఉంటే ముందుగానే తెలుపండి అని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కుప్పగల్ గ్రామంలో కొత్త పాస్ బుక్కులను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాలకు ఒకసారి వచ్చిన ఈ రీసర్వే మళ్ళీ ఎప్పుడు వస్తుందో తెలియదు మార్పులు చేర్పులు ఏవైనా ఉంటే ముందుగానే అధికారులకు తెలియజేస్తే వారి పాస్ పుస్తకాలను ప్రింటింగ్ చేయకుండా వారి సమస్య పరిష్కారం అయిన తర్వాత పంపిణీ చేస్తారని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై..
వైసీపీ ఛలో పోతిరెడ్డిపాడు

బనగానపల్లె జనవరి 3 ప్రభాతవార్త :
వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఫిబ్రవరి 5వతేదీన చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మంగళవారం బనగానపల్లె పట్టణ వైయస్సార్ పార్టీ కార్యాలయం నందు చలో పోతిరెడ్డిపాడు పోస్టర్ ను అయన విడుదల చేశారు. కార్యక్రమంలో సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బివి నాగార్జున రెడ్డి, డి చిన్నబాబు, చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,శ్రీనివాస నాయక్, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, గులాం నబీ రఫు రెడ్డి, గుంజల పాడు సేనా రెడ్డి, రామ సుబ్బారెడ్డి, పలుకూరు జన్జన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం జలాల్లో రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నదని 800 అడుగుల వద్దనుండే విద్యుత్ ఉత్పత్తి పేరుతో తెలంగాణ నీటిని తరలించకపోతున్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఓటుకు నోటు కోసమే రాయలసీమ ప్రాంతాన్ని తాకట్టు పెట్టారని ఈ విషయాన్ని తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని చెప్పారు.రాయలసీమ ప్రాంతానికి ఇంత అన్యాయం జరుగుతుంటే రాయలసీమ ప్రాంత మంత్రులు ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదు అని ప్రశ్నించారు.రాయలసీమ ప్రాంత అన్యాయాన్ని గుర్తించి 800 అడుగుల వద్దనే రాయలసీమ ఎత్తిపోతల పథకానికి నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని,3000 కోట్ల రూపాయలతో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన అపర భగీరథుడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని అన్నారు.80 శాతం పనులను నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూర్తి చేసారని కేవలం 20 శాతం పనులను కూడా పూర్తి చేయలేని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ధ్వజమెత్తారు.రాయలసీమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పై వైఎస్ఆర్సిపి పార్టీ ఉద్యమం ద్వారా ప్రజల్లోకి వెళతాం అని పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా పోతిరెడ్డిపాడు కు వెళ్లి తీరుతాం రాయలసీమ ప్రాంత ప్రయోజనాల కోసం వైఎస్ఆర్సిపి తరుపున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం అని అన్నారు.

ప్రజల కష్టాలకు అండగా.. సీఎం రిలీఫ్

ఆదోని ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :
ప్రజల బాధను తన బాధగా భావించే ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోందనడానికి నిదర్శనంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణీ కార్యక్రమం ఆదోని నియోజకవర్గంలో జరిగింది. ఆదోని శాసనసభ్యులు డా. పార్థసారథి తమ క్యాంపు కార్యాలయంలో 34 మంది లబ్ధిదారులకు రూ.14,45,291/ విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణీ చేశారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు ఈసహాయం ఒక ఆశాకిరణంగా నిలిచింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజల కష్ట సమయంలో ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలవడమే నిజమైన పాలన. పేదలకు వైద్యం అందక ప్రాణాలు కోల్పోకూడదన్న ఉద్దేశంతో సీఎం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరంతరం సహాయం అందిస్తున్నారు. ఆదోని నియోజకవర్గ ప్రజలకు ఈ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హుడికి న్యాయం

జరుగుతుందని, భవిష్యత్తులో కూడా ఆదోని ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు ఉపయోగకరం

: రియల్ టైమ్ డేటాతో ఖచ్చితమైన వాతావరణ సమాచారం
: వ్యవసాయ ప్రణాళికలకు ఉపయోగకరమైన సాంకేతిక వ్యవస్థ

కర్నూలు, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:
ఖచ్చితమైన, రియల్ టైమ్ వాతావరణ పర్యవేక్షణ కోసం ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు నిరంతర డేటాను అందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలోని ఏపీ ట్రాన్స్‌కో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ కేంద్రాలు ఆర్టీజీఎస్ వ్యవస్థకు అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. ఈ ఆటోమేటిక్ వాతావరణ కేంద్రం ద్వారా

వర్షపాతం, నేలలో తేమ శాతం, వాతావరణ పీడనం, గాలి వేగం, ఉష్ణోగ్రత వంటి కీలక వివరాలు ఆటోమేటిక్‌గా ఆన్‌లైన్‌లో నమోదు అవుతాయని కలెక్టర్ వివరించారు. తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేయడానికి, వ్యవసాయ ప్రణాళికలు రూపొందించడానికి ఈ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కేంద్రానికి సంబంధించిన పరికరాల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ భారతి, డివైఎస్ఓ భాస్కర్, రామాంజనేయులు, ఏఎస్ఓ సరళ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ కమిటీ బాధ్యతల స్వీకరణకు.. ముమ్మర ఏర్పాట్లు

: పార్లమెంట్ కమిటీ బాధ్యతల స్వీకరణ ముమ్మర ఏర్పాట్లు
: నూతన కమిటీ ప్రమాణ స్వీకార ఉత్సవానికి కదలిరండి
టీడీపీ అధ్యక్షులు గుడిసె కృష్ణ మ్మ , జనరల్ సెక్రెటరీ నాగరాజు యాదవ్

కర్నూలు హాస్పిటల్ జనవరి3 ప్రభాతవార్త :
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు పార్లమెంట్ నూతన కమిటీని ప్రకటించిన నేపథ్యంలో, ఈ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. ఫిబ్రవరి గురువారం 5 వ తేదీ ఉదయం 10 గంటలకు కర్నూలు నగరం, సుంకేసుల రోడ్డులోని ఎం.ఆర్.సి. కన్వెన్షన్ హాలులో ఈ వేడుక మరియు జిల్లా పార్టీ సమావేశం జరగనుంది. ఈ మేరకు కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు టి.జి. భరత్, ఎన్.ఎం.డి. ఫరూక్, బి.సి. జనార్దన్ రెడ్డి, సవితమ్మతో పాటు తెలుగుదేశం పార్టీ జోన్ 5 ఇన్చార్జి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జులు, మాజీ మంత్రులు మరియు పాలిట్ బ్యూరో సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేయనున్నారు. జిల్లాలోని వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, డీసీసీబీ,

డీసీఎంఎస్ ప్రతినిధులు, మండల, నగర, పట్టణ పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఈ ఉత్సవాన్ని దిగ్విజయం చేయాలని గుడిసె కృష్ణమ్మ కోరారు.

బంగారు దుకాణాలు బంద్..!

: తగ్గుముఖం పట్టిన బంగారం, వెండి
లబోదిబోమంటున్న వ్యాపారులు
ఎమ్మిగనూరు క్రైం, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త :
బంగారానికి భారతీయులకు అవినావభావ సంబంధం ఉంది. బంగారం అంటే స్టేటస్ సింబల్.. అలంకరణ కోసం ఉపయోగించే వస్తువు మాత్రమే కాదు.. ఆర్థిక భరోసా అని కూడా భావిస్తారు. అందుకనే సామాన్యుల నుంచి ధనవంతుల వరకూ వివిధ రకాల బంగారు ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఆసక్తిని చూపిస్తారు. అందుకనే బంగారం ధరలు ఎంత పెరిగినా పెరుగుతున్నా

అమ్మకాలు ఏ మాత్రం తగ్గుముఖం పట్టడం లేదు.బంగారం అంటే ఇష్టపడని మనిషి ఉండడంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా భారతీయులు అత్యధికంగా ఇష్టపడే వాటిలో బంగారం ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది.

దేశవ్యాప్తంగా సగటున రోజుకు ఎన్నో వేల కోట్ల మేర లావాదేవీలు జరుగుతుంటాయి. కొద్దిరోజులుగా అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో.. గోల్డ్ సేఫ్ హెవెన్‌గా (సురక్షిత పెట్టుబడి సాధనం) మారింది. దీంతో ఇటువైపు పెట్టుబడులు పెరుగుతుండటంతో ధరలు కూడా ఆకాశాన్ని అంటాయని చెప్పొచ్చు అనే సమయంలో బగారం ధరల్లో గత రెండు రోజులుగా అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటికే రికార్డు స్థాయి రేటుకు చేరుకున్న పసిడి.. ఇప్పుడు క్రమంగా తగ్గుముఖం పడుతోంది. బంగారం కొనుగోలు దారుల్లో ఆశలను రేకెత్తించింది.ఇప్పుడిప్పుడే ఆరంభమైన వీటి ధరల క్షీణత.. ఇక ముమ్ముందు కూడా కొనసాగుతుందనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి. అంతర్జాతీయ చోటు చేసుకుంటోన్న పరిణామాలు కూడా దీనికి బలాన్ని చేకూరుస్తోన్నాయి. అయితే బంగారు వ్యాపారులకు మాత్రం ఇది షాపింగ్ న్యూస్.. దీంతో బంగారు,వెండి ధరల తగ్గుదలతో వ్యాపారస్తులు లబోదిబోమంటున్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బంగారు, వెండి, వ్యాపారస్తులు దుకాణాలు బంద్ చేశారు.గత కొన్ని రోజులుగా బంగారు, వెండి ధరలు ఆమాంతం తగ్గుతున్నాయి. అటు ధరలు ఎక్కువ ఉన్నప్పుడు కొన్ని కస్టమర్లు ఇప్పుడు తగ్గుతుండటంతో అమ్మడానికి దుకాణాల దగ్గర వెళితే అక్కడ తక్కువ ధరలకు అడుగుతుండటంతో కస్టమర్లకు, వ్యాపారస్తులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకొవడంతో ఏమి చేయాలో అర్థం కాకా వ్యాపారస్తులు దుకాణను బంద్ చేశారు.ఇప్పుడు ఇలా ఉంటే మరో ఒక్క పెళ్లిళ్ల సీజన్ మొదలు అవుతుండగా క్రయవిక్రయాలు ఎలా జరపాలని అటు వ్యాపారస్తులు,ఇటు కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు.

ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి : ఎస్పీ

శ్రీశైలం ప్రాజెక్ట్ ఫిబ్రవరి3, ప్రభాతవార్త :
శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో 8 నుండి 18వ తేదీ వరకు జరుగునున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ మంగళవారం నాడు శ్రీశైలంలో పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో

సమావేశం నిర్వహించడం జరిగింది.అనంతరం శ్రీశైలం నందు భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా తీసుకునే చర్యలలో భాగంగా శ్రీశైలం నందు గల పార్కింగ్ ప్రదేశాలైన రింగ్ రోడ్డు, బస్టాండ్, సాక్షి గణపతి, హటకేశ్వరం ,సుండిపెంట గ్రామం నందు లింగాల గట్టు మొదలగుప్రదేశాలలో స్వయంగా పర్యటించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయ నాయక్, శ్రీశైలం సిఐ జీవన్ గంగనాథ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య భాదితుడికి.. మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బనగానపల్లె ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :
నంద్యాల శాంతిరాం ఆసుపత్రిలో సంజామల మండలం కమలపురి గ్రామ మాజీ సర్పంచ్ తులసిరెడ్డి కుమారుడు అనారోగ్య కారణంతో చికిత్స పొందుతున్న విషయాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట అంబటి రవికుమార్ రెడ్డి మహేంద్ర వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో అటవిక పాలన నడుస్తోంది

– వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ మండిపాటు..!

నంద్యాల, ఫి బ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధిః రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కబడుతన్నాయని కూటమి ప్రభుత్వ హయాంలో గుండారాజ్యం, నడుస్తోందని వైసీపీ లీగల్‌సెల్ నాయకులు పి శ్రీనివాసులు, ఎం ప్రతాప్‌రెడ్డి, తిమ్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ నివాసాలపై కర్రలు, రాడ్లు, పెట్రోల్ బాంబులతో జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ విభేదాలతో

ఇళ్ళపై దాడులు చేయడం, ఇళ్ళల్లో ఉన్న మహిళలపై భౌతికదాడులకు పాల్పడడం అత్యంత అమానుషమని పేర్కొన్నారు. తప్పుంటే న్యాయస్థానాలు ఆశ్రయించాలి కానీ, న్యాయం కోరిన వారిపై దాడులు చేయడం ఏవిధమైన ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. తిరుపతి లడ్డులో కల్తీలేదని సిబిఐ స్పష్టం చేసినప్పటికి ఆ అంశాన్ని వక్రీకరిస్తు వైసీపీ నాయకులపై అవాకులు, చావాకులు పేల్చడం సరికాదన్నారు. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడం దౌర్జన్యాలను పాల్పడడం ద్వారా కూటమి ప్రభుత్వం డైవర్టు రాజకీయాలకు పాల్పడుతోందని అరోపించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజల ప్రశ్నల నుంచి తప్పించుకునేందుకు ఇలాంటి దాడులు, బెదిరింపులకు దిగుతుందన్నారు. ఇలాగే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఊరుకునేది లేదని చట్టపరంగా గట్టిపోరాటం చేస్తామని వైసీపీ లీగల్‌సెల్ నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నంద్యాల వైసీపీ లీగల్‌సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పి శ్రీనివాసులు, నంద్యాల ప్రసిడెంట్ ఎం ప్రతాప్‌రెడ్డి, అఫీషియల్ సోప్రక్ పర్సన్ తిమ్మారెడ్డి వివేకానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యస్థంగా వచ్చిన జీవో చెర నుండి ఎస్సీఐ కాలనీ వాసులను కాపాడండి

నంద్యాల, ఫి బ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధిః ఎస్సీఐ కాలనీలో సర్వేనం.2299లో పది పదిహేను దశాబ్దాలుగా ప్రజలు స్థలాలు కొనుగోలు చేసి మున్సిపాలిటి అనుమతితో ఇళ్లు నిర్మాణం చేసుకొని ఇంటి కుళాయి పన్నులు చెల్లిస్తున్నారు. హటాత్తుగా 2018 లో ప్రభుత్వం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వక్ఫ్ ఆస్తులుగా ఏకపక్షంగా ప్రకటించింది. అప్పటి నుండి ఆస్తులు క్రయ విక్రయాలు జరగకుండా నిలబడిపోయినాయి. గృహవాసులు చాల ఆందోళనకు గురవుతూ కలెక్టర్‌కు విన్నవిస్తే అక్కడి నుండి మళ్లీ తహశీల్దార్‌కు విన్నవించుకోమన్నారు. 2299 సర్వేనం. వాసులు తాము స్వయాన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను కలిసి తమ సమస్యల పరిష్కారం కావడం లేదని తమకు ఆత్మహత్య సాదృశ్యంగా ఉందని అర్బన్ తహశీల్దార్ శ్రీనివాసలు వద్ద మొరపెట్టుకున్నారు. ఇంటి పత్రాలు, ఇంటి పన్నులు, కొళాయిపన్ను రసీదులు తదితర డాక్యుమెంటు వెరిఫికేషన్ నిమిత్తం సమర్పించారు. జివో ఎంఎస్ నం.310/26-07-2023 ప్రకారం 2299పై ఉన్న ఆంక్షలు తొలగించే అవకాశం ఉన్నా అధికారులు ఎందుకు వెనకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని నంద్యాలలో తమకు న్యాయం జరగకపోతే అందరు ముఖ్యమంత్రి ప్రజాదర్బార్‌కు వెళ్లడానికి సిద్ధమవుతున్నట్లు చర్చించు కుంటున్నారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో షేక్ అబ్దుల్ సమ్మద్, ఎసిపి బాషా, షేక్ మగ్బూల్, రెడియో బాషా, శ్రీనివాసులు, సతీష్, రమణ, ఉశేన్, ఖాదర్ బాషా, నాగశేషు, పాల్గొన్నారు.

ఛలో పోతిరెడ్డిపాడును విజయవంతం చేద్దాం

కొత్తపల్లె, ఫి బ్రవరి 3, ప్రభాతవార్తః రైతుల హక్కుల కోసం ఫిబ్రవరి 5న జరిగే ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమాన్ని రైతు సోదరుల సమిష్టి పోరాటంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుచ్చన్నగారి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం మండల కేంద్రం కొత్తపల్లెలో ఛలో పోతిరెడ్డిపాడు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి గత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టారన్నారు. అయితే ఇప్పటి ప్రభుత్వం ఆ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని నిలిపివేసి రాయలసీమ నేతలకు తీవ్ర ద్రోహం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిచేసి ఆదుకోవాలన్నారు. ఈపథకం నిలిపివేతను వ్యతిరేకిస్తు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, నందికోట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త దారా సుధీర్‌ల ఆధ్వర్యంలో ఈనెల 5న ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహాబూబ్ బాష, మాజీ ఎంపీటిసి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ నాగలక్ష్మీరెడ్డి, మండల జోనల్ సెక్రెటరీ మునిరంగ, క్రిస్టియన్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు పరుశురాముడు, వైసీపీ నాయకులు రవీంద్రారెడ్డి, నారాయణరెడ్డి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి

కొత్తపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి పట్టాదారు పాసుబుక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య బుధవారం కొత్తపల్లె మండలం శివపురం గ్రామానికి రానున్న నేపథ్యంలో ఆయన పర్యటను విజయవంతం చేయాలని కొత్తపల్లి టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండల అన్నిగ్రామాల ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు ప్రజలు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

వ్యవసాయం కుటుంబం నుండి వైద్యవృత్తి..

బండిఆత్మకూరు, ఫి బ్రవరి 3, ప్రభాతవార్తః ఒకసాధారణ రైతు కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి గ్రామాల్లో వైద్యసేవలు లేక పేద,మధ్య తరగతి ప్రజలు పడుతన్న ఇబ్బందులు చూసి ఎలాగైన డాక్టర్ కావాలనే తపనతో చిన్ననాటి నుండి కష్టపడి చదివి నేను డాక్టర్ వృత్తిలో కొనసాగుతున్న సంఘటన బండిఆత్మకూరు మండంలో జరిగింది. వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని పరమటూరు గ్రామానికి చెందిన మాదవరెడ్డికి ఇద్దరు సంతానం కూతురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో స్థిరపడగా, కుమారుడు ఎంబిబిఎస్ పట్టా పొంది సొంతంగా ఆసుప త్రి నెలకొల్పి పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నారు. మాధవరెడ్డికి ఒకసాధారణ వ్యవసాయ కుటుంబం. తను పడుతున్న కష్టాలు తన పిల్లలు పడకూడదని పిల్లల లక్ష్యాల కనుగుణంగా చదువుకునేందుకు ఏర్పాటు చేశాడు. అందుకు అనుగుణంగానే ఇద్దరు పిల్లలు అనుకున్న లక్ష్యాన్ని చేరి తల్లిదండ్రుల ప్రతిష్టను, గ్రామ ప్రతిష్టను పెంచారు. ప్రభుత్వ ఉద్యోగం వైపుకు వెళ్లకుండా తమకుమారుడికి నంద్యాల పట్టణంలో డాక్టర్ అనిల్ చిన్నపిల్లల అసుపత్రి అనే పేరుతో వైద్యశాలను ఏర్పాటుచేశారు. ఇప్పటికే మండలంలోని చాల గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వ హించి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణి చేస్తున్నారు. ముఖ్యంగా చెంచుగూడెంలలో కూడ ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి వైద్యసేవలు అందిస్తున్నట్లు డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

సీనియర్ ఫోటోగ్రాఫర్ షేక్ అల్లిసా మృతి

పాములపాడు, ఫి బ్రవరి 3, ప్రభాతవార్తః పాములపాడు గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ అల్లిసా (62) అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతిచెందారు. మంగళవారం ఈయన మృతికి పాములపాడు మాజీ సర్పంచ్ విజయసింహారెడ్డి, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, శివశంకర్‌స్వామి, వైసీపీ మండల కన్వీనర్ టి నాగరాజు, బాలాజీ అగ్రో ఏజెన్సీ ప్రొపెటర్ నాయిని మధుసూదన్‌రావు, బీసీ సంఘం నాయకులు గట్టు శివశంకర్, సీపీఎం సీనియర్ నాయకులు బి రామేశ్వర్‌రావు, సీపీఎం మండల నాయకులు వెంకటేశ్వర్‌రావు, సామన్న, వివిధ ప్రజాసంఘాల నాయకులు మహమ్మద్ గని, వెంకటేశ్వర్లు, పెద్ద సుబ్బారెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఖాజా మోహిద్దిన్, మౌలా ఉశేన్, షఫి, ఇస్మాయిల్, వివిధ పత్రికల పాత్రికేయులు అల్లిసా మృతికినివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్త పరిచారు. వారు మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లు అందుబాటులోకి రానికాలంలో గత 30 సంవత్సరాల క్రితం ఫోటోగ్రఫి రంగంలో పాములపాడు మండలంలోని అన్నిగ్రామాల్లో సేవలందించారన్నారు. ఆయన పత్రికారంగానికి కూడ ఫోటోలు తీసి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఈయన మృతి తీరని లోటని పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెట్‌తో అన్నివర్గాలకు ప్రయోజనం

బేతంచెర్ల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని బిజెపి జిల్లా కార్యదర్శి నాగమోహన్‌రెడ్డి, ఉపేంద్రలు అన్నారు. మంగళవారం బిజెపి మండల అధ్యక్షులు దాదాగాళ్ళ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు గుండా అశ్వర్థనారాయణ అధ్యక్షతన విలేఖరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశంలో అన్నివర్గాలకు ప్రయోజనకరంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టడంతో రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.3300 కోట్లు, అమరావతికి రూ.1500 కోట్లు కేటాయించడంతో పాటు మరిన్ని ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత కల్పించడంతో జరిగిందన్నారు. రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో అనుసంధానిస్తు రేర్ కారిడార్ ఏర్పాటు చేయడం ఎంతో ప్రయోజనకరం అన్నారు. ఇలా ప్రతి సామాన్యునికి ప్రయోజనం చేకూరేలా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సీనియర్ న్యాయవాది నందిపల్లె నారాయణ, ప్రధాన కార్యదర్శులు రవిశంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ, అరుణ్‌కుమార్, సతీష్ పాల్గొన్నారు.

కునుకుంట్లలో టెక్కెస్వామి ఉరుసు

అవుకు రూరల్, ఫి బ్రవరి 3, ప్రభాతవార్తః కునుకుంట్ల గ్రామ వెలుపల గల టేక్కే స్వామి ఉరుసు కార్యక్రమం ఈనెల 5, 6 తేదిల్లో నిర్వహిస్తున్నట్లు నిరా వ్వాహకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా బందోబస్తు ఏర్పాట్ల నిమిత్తం అవుకు ఎస్ఐ జి ఆశోక్ తన సిబ్బందితో టెక్కెస్వామి దర్గాను సందరి శించి అక్కడున్న దర్గా కమిటీ సభ్యులతో, నిర్వాహకులతో మాట్లాడి ట్రాఫిక్ మరియు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులతో చర్చించారు.

టిడిపి నాయకులపై వైసిపి పోలీసులకు ఫిర్యాదు

నందికొట్కూరు, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త: కల్తీ నెయ్యి అంశంపై సిట్ చార్ షీట్‌కు విరుద్ధంగా మాజీ సి.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి. వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి ల పోటోలతో కూడిన ప్లెక్సీలను ఏర్పాటు చేసి తప్పుడు అపవాదులు కలిగిన పోష్టర్లు ఏర్పాటు చేసి ప్రజల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులను, కార్యకర్తలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త డా.దారా సుధీర్ పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతు టిడిపి మూకలు మాజీ మంత్రి అంబటి రాంబాబు పార్టీ ఆఫీసుపై దాడి, జోగి రమేష్ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్రంలో చంద్రబాబు రెడ్‌బుక్ పాలన కొనసాగిస్తున్నారని, పట్ట పగలు టిడిపి రౌడీలు కర్రలు, రాళ్ళతో రోడ్ల పైకి వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అయిన పోలీసులు పట్టించుకోవడంలేదని, చంద్రబాబు రాష్ట్రంలో మళ్ళీ ఫ్యాక్షన్ ప్రోత్సాహిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో చంద్రబబు డైవర్స్‌న్ పలిటిక్స్ నడిపిస్తున్నారే తప్ప ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి వేశారని, తిరుమల తిరుపతి లడ్డులో జంతుకొవ్వు కలపలేదని సిట్ అధికారులు చెప్పిన చంద్రబాబు యూ టర్న్ తీసుకొని దాడులకు పాల్పడుతుంటే, సనాతన ధర్మం అంటు తిరుగుతున్న పవన్ కళ్యాణ్ ఎక్కడ అని, ఇద్దరు కలిసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆయన విమర్శించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖి

నందికొట్కూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: పట్టణంలోని అగ్రికల్చర్ ల్యాబ్‌లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ)కర్నూలు జిల్లా వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఆత్మ పీడి శ్రీలత, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సుజాత రైతులతో ముఖాముఖి మాట్లాడుతు రైతులకు సంభంధించిన ప్రత్యేక గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ గురించి మాట్లాడారు. ఈ పంట నమోదు చేసుకోవడానికి ఏపి ఎయిమ్స్ క్రాబ్ బుకింగ్ యాప్ గురించి వివరించరు. వివిధ పంటల క్రాప్ స్టేజి గురించి పంటల యాజమాన్యం గురించి, కిసాన్ డ్రోన్స్ గురించి రైతులకు వివరించి రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు తగిన సలహాలు, సూచనలు చేశారు. నందికొట్కూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.గిరీష్, నాలుగు మండలాల ఏఓలు పి.షేక్షావలి, మురళీధర్, పీరునాయక్, కృష్ణారెడ్డి, టెక్నికల్ ఏవో ఫణీశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీ గాయత్రిదేవి 23వ వార్షికోత్సవం

ఆస్పరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మండల పరిధిలోని శంకరబండ గ్రామం సమీపంలో ఉన్న రామతీర్థం క్షేత్రంలో స్వస్తి విశ్వవసు నామ సంవత్సరం ఉత్తరాయణం మాఘమాసం భహుళ తదియ నేటి నుండి ఆరు శుక్రవారం వరకు బహుళ పంచమి వరకు వివిధ దైవ రథోత్సవ కార్యక్రమాలు జరుగును. 23వ వార్షికోత్సవం సంధర్భంగ శ్రీగాయత్రీదేవి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు రూపామోహన్‌శర్మ, గ్రామపెద్దలు తెలిపారు. నేడు గంగ పూజ ,గోపూజ,గణపతిపూజ, పుణ్యాహవచనం, ఋత్విగరణం,రక్షాభంధనం, పంచగవ్యమేళనం, మంటపారాధన, గణపతి హోమం, మంగళహారతి, తీంర్థప్రసాద వినియోగం. **సాయంత్రం :-** అంకురార్పణం, దిశా హోమం, మంగళ హారతి, తీర్థప్రసాద వినియోగం ఆరు గంటలకు నారాయణ ప్రైమ్ స్కూల్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమాలు జరగుతాయని వారు తెలిపారు. 5న గురువారం ఉదయం అమ్మవారికి శ్రీఅమర్‌నాథ్ లింగం, ద్వాధశ జ్యోత్రి లింగానికి, శ్రీ శనగల బసవన్న,శ్రీ అభయాంజనేయస్వామి దేవతామూర్తులకు, ప్రత్యేక అలంకరణ. అశేష పూజలు జరుగును, ప్రాత::కాల పూజ దిశ హోమం, మూలమంత్ర జపం, రుద్ర, దుర్గా, పవమాన హోమం, మంగళ నిరాజనం, ప్రసాద వినియోగం, సాయంత్రం గ్రామోత్సవం, పల్లకి సేవ, దీక్ష హోమాలు, ప్రదోషకాల పూజ, మహా మంగళహారతి, ప్రసాద వినియోగం, రాత్రి ఓరుగంటి యామిని బృందంచే నాటక ప్రదర్శన నిర్వహించ బడును. 9 గంటలకు భజన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. శుక్రవారం వేకువ జామున ప్రభోత్సవం అమ్మవారికి,జ్యోతిర్లింగాలకు విశేష పూజలు జరుగును, సాయంత్రం 4 గంటలకు రథాంగ హోమము, అశేష భక్తజనుల మధ్య రథోత్సవాన్ని లాగడం జరుగుతుందని వారు తెలిపారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ఆస్పరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్తానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సంధ్యారాణి మాట్లాడుతు సమస్యల సాధన కోసం ఈ నెల 12న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం డాక్టర్. దుర్గాబాయి కి సమ్మె నోటీసును అందజేశారు. సిఐటియు నాయకులు బాలకృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షుడు మధురెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి రవి, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు లక్ష్మి, భువనేశ్వరీ, రత్నమ్మ, ఇంద్రమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఆదోని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్

ఆలూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని జంగమ వీరశైవ లింగాయత్ ఆలూరు అధ్యక్షులు వీరభద్ర గౌడ్ డిమాండ్ చేశారు. ఆలూరు జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆదోని జిల్లా సాధన రిలే దీక్షలు మంగళవారం కు 54వ రోజుకు చేరుకుంది. వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు భీమా, మల్లీగౌడ్, బసవరాజుగౌడ్, ఆనంద్,విరుపాక్షి, జగదీష్, రామన్న గౌడ్, చిన్న కొండప్ప, సిద్దప్ప, నాగరాజు, కుమార్‌గౌడ్, ఈశ్వర్‌గౌడ్, గజేంద్ర దీక్షలో కూర్చున్నారు. వీరికి జేఏసీ నాయకులు కత్తి రామాంజ నేయులు, ఎల్లప్ప, పూలరామాంజనేయులు, సిపిఐనాయకులు రామాంజనేయులు, సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని వారు కోరారు.

రాయలసీమకు తీరని ద్రోహం చేసింది జగనే : ఎమ్మెల్యే

పత్తికొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: రాయలసీమను వ్యవసాయ సాగునీటి రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో వెనక్కి నెట్టి సీమ ప్రజలకు సీమ రైతాంగానికి జగన్‌రెడ్డి తీరని ద్రోహం చేశాడని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని రాతన గ్రామంలోని చెరువును ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు వైసిపి నాయకులు రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు నిలిచిపోవడానికి ప్రధాన కారణం జగనేనని మండిపడ్డారు. రాజీకయ లబ్దికోసం గత ప్రభుత్వ హాయాంలో చేసిన తప్పిదాలను తమపై నెట్టడం చాలా ధుర్మాగర్గ మన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో 108 చెరువులు హాంద్రీనీవా కాలువల ద్వారా నీరు నింపే కార్య క్రమాన్ని టిడిపి ప్రభుత్వ హాయాంలోనే జరిగిందన్నారు. రాబోయే కాలంలో ప్రతి ఎకరాకు నీరంధిం చేందుకు రిజర్వాయర్ కోసం స్థలం చూస్తామన్నారు. రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం ఏదైన ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే తెలిపారు. రాయలసీమ సస్యశ్యామలం చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కరువు సీమలో ఉద్యాన సిరులు పండించేలా చంద్రబాబు పని చేస్తున్నా రన్నారు. వైసిపి నాయకులు వాస్తవాలను మాట్లాడకుండా రోడ్లపైకి వచ్చి ఇష్టానుసారంగా మతి భ్రమించి బూతులు మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆధార్ క్యాంప్

అవుకు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: నేటి నుంచి అవుకులో ఆధార్ అప్డేట్ స్పెషల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణవేణి మంగళవారం తెలిపారు. నేడు అవుకులోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో, 5వ, 6వ తేదీల్లో అవుకు లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో, 7వ తేదీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహిస్తారని తెలిపారు. ఆధార్లో పేర్లు, తండ్రి పేర్లు , అడ్రస్సు తదితర వాటిల్లో మార్పుల కోసం ఈ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున అవసరమైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతు బజార్‌లో.. రైతు బేజార్..!

(మొదటి పేజీ తరువాయి) : పోయేటువంటి దారిని మూసివేశారు. ఇది మరో పెద్ద సమస్యగా మారింది. మెయిన్ రోడ్డు నుంచి మున్సిపల్ కాంప్లెక్స్‌కు వెళ్లే ఎడమ, కుడి వైపుల రహదారులను ప్రైవేట్ బంకులతో పూర్తిగా ఆక్రమించడంతో రైతు బజార్‌కు వెళ్లేందుకు దారి లేకుండా పోయింది. కొందరు ప్రైవేట్ వ్యక్తులు తమ సరుకును రహదారిపై అడ్డంగా పెట్టడం వల్ల వినియోగదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చర్చికి-మున్సిపల్ కాంప్లెక్స్‌కు మధ్య ఉన్న సందును బంకులు వేసి రహదారి లేదు అన్నట్లుగా సృష్టిస్తున్నారు. చాలాకాలంగా మూసివేయడంతో ప్రజలకు అదనపు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ దారిని తెరిచి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని రైతులు, వినియోగదారులు మున్సిపల్ మరియు రైతు బజార్ అధికారులను కోరుతున్నారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతు బజార్‌లోనే రైతులకు రక్షణ లేకపోతే, అధికారులు ఎప్పుడు స్పందిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరి ఈ సమస్యలపై సంబంధిత అధికారులు ఎంతవరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. ఇదే విషయమై ఏడి. నారాయణ మూర్తి ను మున్సిపల్ కాంప్లెక్స్ కు చర్చికి మధ్యలో ఉన్న సందును ఎందుకు బంద్ చేపించారని అడగగా వాహనదారులు వాహనాలు నిలపడం వలన ఇబ్బంది అవుతుందని పోలీస్ సిబ్బంది వారు రస్తాను బందు చేపించినట్లుగా ఆయన తెలిపారు.

రతనాల సీమగా తీర్చిదిద్దడం.. కూటమితోనే.. సాధ్యం..!

(మొదటి పేజీ తరువాయి) : 2014 19 లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రూ.12,011 కోట్లు ఖర్చు చేసిందని, గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లు గడిచిన కానీ రాయలసీమ అనేటువంటి అభివృద్ధి చేయలేదని మళ్లీ ఎన్డీయే కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన 19 నెలల పాలనలో రూ.8 వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. రాయలసీమలోని ప్రతి ప్రాజెక్ట్ ఖరీఫ్ లో సాగునీరు పుష్కలంగా అందించి నేడు రబీకి 80 శాతం పూర్తి నిల్వతో ఉన్నాయని, జగన్ వైసీపీ నేతలు తమ ఉనికి కోసమే రాయలసీమ రైతులకు ద్రోహం అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని సీమలో జగన్ కార్యకర్తలతో సహా ప్రతి రైతు ఆనందంగా ఉన్నారని ఒక్క జగన్ తప్ప సీమ లిఫ్ట్ పై తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీ నేతలు తమ సొంత నియోజకవర్గాలకు గతంలో ఏమి వెలగబెట్టారో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. జగన్ సొంత జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే పట్టించుకోలేని వారు ఎందుకు మాట్లాడుతున్నారని అన్నారు. అంతేకాకుండా చంద్రబాబు జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు సాగునీరు అందించారని శ్రీశైలం నియోజకవర్గంలోనే సాగునీటి ప్రాజెక్టులకు గత నాయకులు ఒక్క రూపాయ నిధులు కేటాయించలేక పోయారని ఎద్దేవా చేశార

సీఎం పర్యటనను అడ్డుకుంటాం..!

కర్నూలు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి : ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇస్తామని ఆపద్ధపు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని నిరసిస్తూ, ఫిబ్రవరి 7న కలుగొట్లలో జరిగే సభను అడ్డుకుంటామని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నలు ఓ పత్రికా సమావేశంలో హెచ్చరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, సోమన్న లు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రత్యేక జాబ్ క్యాలెండర్ పిలుస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల పూర్తి చేస్తామని ఎన్నికల్లో తప్పుడు హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఓర్వకల్లును పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసి యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని గొప్పలు చెప్పుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లెక్క వలసలు వెళ్లే పరిస్థితి నెలకుంది. చదువుకున్న యువత నోటిఫికేషనల్ల కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్స్ లో మగ్గుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఓర్వకల్లు పరిశ్రామిక హబ్ లో స్థానిక యువతకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ దాదాపు ..6,500 కోట్ల బకాయిలు పెండింగ్లో ఉన్నాయి. ఈ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల హామీ జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి గుర్తు చేసేందుకు ఫిబ్రవరి 7న కలుగోట్లలో జరిగే చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటామని తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బేషన్న, నగర నాయకులు శ్రీకాంత్, అఖిల్, శివ, ప్రసాదు తదితరులు పాలొగొన్నారు.

సచివాలయం ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

డోన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : ప్రభుత్వానిబంధనలో నిర్లక్ష్యం చేస్తే సస్పెన్షన్ వేటు తప్పదని డోన్ మున్సిపల్ కమిషనర్ ఎస్ ప్రసాద్ గౌడ్ అన్నారు మంగళవారం మున్సిపల్ కమిషనర్ చాంబర్లో ఏర్పాటు చేసిన సచివాలయం సిబ్బందితో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన సర్వేలనను మరియు అధికారుల ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తూ సచివాలయ ఉద్యోగులు వారి పనులను చేయనందుకు, సచివాలయాల్లో మరియు వారికి కేటాయించిన వార్డులలో ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు 8 మంది సచివాలయం ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగిందని, ఇకపై ఎవరైనా వారి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై సస్పెన్షన్ వేటు తప్పదని, సస్పెండ్ అయిన వారు వారికి కేటాయించిన సర్వేలను పూర్తి చేసిన ఎడల వారి సస్పెన్షన్ ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవడం జరుగునని, అలాగే ప్రతి సచివాలయంలో మునిసిపాలిటీకి సంబంధించిన ఒక రెగ్యులర్ ఉద్యోగి మరియు ఇద్దరు ఆర్పీలను సహాయార్థం నియమించడం జరిగిందని, ప్రభుత్వం ఇచ్చిన సర్వేలను తప్పక పూర్తి చేసి తీరుతామని మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. సక్రమంగా పనులు చేయని సచివాలయం ఉద్యోగులకు ఛార్జ్ మెమోలు, షోకాజ్ నోటీసులను పలుమార్లు ఇవ్వడం జరిగిందని మార్పు లేని వారి పై సస్పెన్షన్ వేటు తప్పదని మునిసిపల్ కమిషనర్ హెచ్చరించారు.

పోతిరెడ్డిపాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పగిడ్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం అడ్డుకునే ప్రయత్నాలకు నిరసనగా 5వతేదీన చేపట్టన ఛలో పోతిరెడ్డి పాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వైకాపా మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న కోరారు. మంగళవారం మండల కేంద్రమైన పగిడ్యాల బస్టాండు వద్ద ఉన్న దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహంవద్ద వైకాపా మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న గోడపత్రికను ఆవిష్కరించారు. పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న మాట్లాడుతూ వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఆదేశాలమేరకు రాష్ట్రయువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త డాక్టర్ ధారా సుధీర్ ఆధ్వర్యంలో 5వతేదీన చేపట్టిన ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ,కావున నందికొట్కూరు నియోజవర్గం నుండి రైతులు ప్రజలందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవతంచేయాలనీ వైకాపా మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న కోరారు. గోవిందరెడ్డి,పాలమర్రి చెన్నయ్య, శివరామిరెడ్డి, ప్రసాద్, రాజేష్, శివ, ఈశ్వరయ్య, సుద్దాం, మల్యాల సుంకన్న, చిన్నమాబు, బీరప్ప, సవారి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

సర్వే పగడ్బందీగా చేయాలి

హాలహర్వి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త; యూనిక్ ఫ్యామిలీ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ వరలక్ష్మీ సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యూనిక్ ఫ్యామిలీ సర్వేపై సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు, వారి వృత్తి, ఆస్తి వివరాలు పగడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా పీ4 సర్వే, ఇంటింటి సర్వే తదితర సర్వేలను వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు ఓంప్రకాష్, నరసింహా, రామకృష్ణ, ఆయా సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీ గ్రామదేవత ప్రతిష్ట మహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఈబీజీ గోవింద్‌గౌడ్

హొళగుంద, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త; శ్రీ గ్రామదేవత ప్రతిష్టా మహోత్సవ పోస్టర్‌ను మంగళవారం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ చేతులమీదుగా స్థానిక నివాసంలో ఆవిష్కరించారు. గజ్జల్లి గ్రామ సర్పంచ్ గిరిమల్లయ్య, పూజారి రామలింగ, నాగరాజుస్వామి, శంభులింగ తదితరులు కలిసి గ్రామదేవత ప్రతిష్టా మహోత్సవ పోస్టర్‌ను అధికారికంగా లాంచ్ చేశారు. వారు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన గజ్జల్లిలో జరగనున్న ఆలయ ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు తొలిమెట్టు పది పరీక్షలు..

ఆదోనిలీగల్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త; విద్యార్థులకు తొలిమెట్టు పది పరీక్షలు అని, పదిలో మంచి మార్కులు సాధించాలని జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమాధికారి కె.ప్రసూన, సహాయ అదికారి మాదప్ప, శ్రీనివాసులు, ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహంలో సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ ఆదోని డివిజన్ పరిధిలోని వసతి గృహాల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయపడకూడదని, ఎలా చదవాలి, ఎలా అర్థం చేసుకోవాలి, ఎక్కడ మార్కులు సాధించగలమన్న దానిపై దృష్టి సారించాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి హాస్టల్‌కు మంచి పేరు తేవాలన్నారు. రాష్ట్ర వసతిగృహ సంక్షేమాధికారుల సంఘం నాయకులు శ్రీనివాసులు, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు దామోదర్, మోటివేషన్ ప్రసంగీకులు అలీఅక్బర్, శేషుబాబు, సబ్జెక్టు టీచర్లు భాస్కర్, రామకృష్ణ, మహాదేవప్ప పాల్గొన్నారు.

కమనీయం.. రమణీయం మద్దమాంబ రథోత్సవం..

– అశేష జన సమూహం మధ్య మద్దమాంబ రథోత్సవం

మద్దికెర, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికెరలో మంగళవారంనాడు అశేష జన సమూహం మధ్య మద్దమాంబ రథోత్సవం వైభవంగా జరిగింది. రతాంగ హోమం, 5;45 గంటలకు అశేస జనవాహిని మద్య అమ్మవారి రథోత్సవం చేపట్టారు. వేడుకలను తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. ఉదయం అమ్మవారికి నియోజకవర్గ ఎమ్మెల్యే కేశ శ్యాంబాబుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ధనుంజయ, లక్ష్మీనారాయణ, రంగయ్య, చంద్రశేఖర్‌గౌడ్, రాఘవేంద్ర, జంబునాథ్‌రాయుడు, గడ్డం రామంజి, విటోబా తదితరులు పాల్గొన్నారు.

రైతులే స్వయంగా ఈ పంట నమోదు చేసుకునేందుకు అవకాశం

గడివేముల, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త; రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా స్వయంగా రైతులే ఈ పంట నమోదు చేసుకోవచ్చని, అలాగే పంట సాగు వివరాలను తెలుసుకోవచ్చని గడివేముల మండల వ్యవసాయ అధికారి (ఏఓ) జి.కె.పవన్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని బుజునూరు గ్రామంలో జొన్నపంట సాగుచేసిన రైతులతోనే స్వయంగా ఈ పంట నమోదు చేయించారు. ఏఓ మాట్లాడుతూ రైతులు స్వయంగా పంటల నమోదు చేసేటప్పుడు ఏమైనా ఇబ్బందులు ఉంటే మీ గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలన్నారు. పంటల నవమోదదు సమయంలో రైతులకు మూడు దశల్లో సంక్లిప్త సమాచారం అందుతుందన్నారు. రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే తమ వ్యవసాయ సిబ్బంది నమోదు చేసే ప్రక్రియను తెలియజేస్తారన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఈఓ మోహన్, వీఏఏ హబీబ్, రైతులు పాల్గొన్నారు.

అనాథలకు సాయం చేస్తే దేవుడికి చేసినట్టే...

మంత్రాలయం, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త; సమాజంలో ఉన్న అనాథలకు సాయం చేస్తే ఆ దేవుడికి చేసినట్లేనని వైసీపీ నేత జక్కయ్య అన్నారు. మంగళవారం ఆయన బూదూరులో స్వగృహంలో ఎమ్మిగనూరు అనాథ ఆశ్రమానికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. ఆయన మాట్లాడుతూ అనాథలకు సాయం చేస్తే ఆ దేవుడు మన కుటుంబాలకు మేలు చేస్తాడన్నారు. ఎమ్మిగనూరులోని పూలే అంబేద్కర్ సొసైటీ అనాథాశ్రమ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న, నిర్వాహకురాలు ప్రతిభా భారతికి ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఆపదలో ఉన్న వారికి తప్పకుండా సాయం చేసెబ్బంది పద్మశ్రీ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

మంత్రాలయం, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త; మండల పరిధిలోని మాధవరం అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ప్రసాద్‌రావు మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు.... కర్ణాటక ప్రాంతానికి చెందిన ఉష అనే మహిళ కర్ణాటకలోని గిల్లేసూగూరు నుంచి చెక్‌పోస్టు మీదుగా కర్ణాటక మద్యం తీసుకుని వెళ్తుండడంతో తమ సిబ్బందితో పట్టుకున్నామన్నారు. మహిళపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది గులఖాన్, రమణబాబు ఉన్నారు.

మీభూమి మీ సొంతమే.. గత పాలనగుర్తులకు స్వప్తి..!

కోవెలకుంట్ల, ఫిబ్రవరి3,ప్రభాతవార్త : పూర్వకాలంనుండి మీ తాతలు, ముతాతలు సంపాదించిన పెట్టిన మీ భూములు ఇతర గుర్తులు లేకుండా ప్రభుత్వం రాజముద్రతో మీ భూఐములు మీకే సొంతమని బిజనవేముల గ్రామ తెలుగు దేశం నాయకుడు గజ్జలవుశేనయ్య, వెలగటూరు టిడిపి సీనియర్ నాయకుడు ధనుంజయ్‌యాదవ్ లు అన్నారు. మంగళవారము తహశీలుదారు పదన్‌కుమారురెడ్డి సార్యంలో సిర్వే అనంతరము పట్టాదారుపాస్‌బుక్కులను వెలగటూరు బిజినవేముల గ్రామాల్లో ధనుంజయ్‌యాదవ్, గజ్జలవుశేనయ్యలతో పంపిణీ చేయించారు. ఈసందర్భముగా తెలుగు దేశం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మన భూములను వారి సొంత భూములు మాదిరిగా వాటి పోటో, పొలాల్లో వారిబొమ్మతో కూడిన రాళ్లుఉండే వని మన ప్రభుత్వం వచ్చిన పిదప వాటిని మొత్తం రద్దు చేసి పొలాల్లో రాళ్లను తొలగించి అలాగే మనపాస్ బుక్కు మీద రాజముద్ర వేయించి మన నాయకుడు రాష్ట్ర మంత్రి బిసి జనార్దరెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనకు అందించారని చెప్సారు ఇక రైతన్నలు ఎలాంటి భయము అందోళన చెందాల్సిన అవసరము లేదని వారు చెప్పారు.

బండలాగుడు పోటీల్లో విజేత కోత్తూరు వృషభాలు

క్రిష్ణగిరి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో తాతలాలుస్వామి ఉరుసు ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీల్లో యస్.కోత్తూరు గ్రామానికి చెందిన బి.యస్.యస్ రెడ్డి చెందిన వృషబాలు 5812.5 మీటర్లు లాగి మొదటి స్థానంలో నిలిచాయి.రెండవ స్థానంలోకర్నూలు జిల్లా వెంకటగిరి గ్రామానికి చెందిన బి.యల్.కె బుల్స్ శశాంక్ ఎద్దులు నిలిచాయి.మూడవ స్థానంలో నంద్యాల జిల్లా బేతేంచెర్ల గ్రామానికి చెందిన మేకల భానుజా ఎద్దులు నిలిచాయి.నాలుగవస్థానంలో బెళగల్ మండలం,యనగండ్ల గ్రామానికి చెందిన భద్రవిజయభాస్కర్ ఎద్దులు నిలిచాయి.ఐదవస్థానంలో కంచుపాడుకు చెందిన ఆంజనేయరెడ్డి,మారెళ్ల రామలింగడు ఎద్దులు నిలిచాయి.ఆవరస్థానంలో నంద్యాల జిల్లా పెద్దకొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి జనార్దన్‌రెడ్డి ఎద్దులు నిలిచాయి.ఏడవస్థానంలో బెళగల్ మండలం యనకండ్ల గ్రామానికి చెందిన భద్ర విజయాబాస్కర్ ఎద్దులు నిలిచాయి.వీరికి దాతలు ఉత్సవ కమీటీ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతిని పైగేరి బజారప్పకుమారుడు చిన్న మాదన్న వీరి కుమారుడు శ్రీనివాసులు రూ50వేలు అందజేశారు రెండవ బహుమతిని తాతలాలు స్వామి ఉత్సవ కమీటీ రూ25వేలు,పత్తిరంగన్న రూ5వేలు అందజేశారు.నాలుగవ బహుమతిని పైగేరి నాగిరెడ్డి కుమారుడు మాదన్న రూ20వేలు అందజేశారు. 4వ బహుమతిని కుమ్మరి గౌరప్ప కుమారుడు కేశవులు రూ15వేలు అందజేశారు 5వబహుమతిని ఎరుకలచెర్వు వెంకటరాముడు శ్రీను రూ10వేలు అందజేశారు. 6వ బహ మతిని కొత్తపల్లె కుమ్మరికేశన్న కుమారుడు చంద్ర రూ8వేలు అందజేశారు.7వబహుమతిని కుమ్మరి సంజన్న కుమారుడు లక్ష్మన్న రూ6వేలు అందజేశారు.ఈ బహుమతులను గ్రామ పెద్దలు,ఉత్సవ కమీటీ అధ్వర్యంలో దాతల చేతుల మీదుగా ఎద్దుల యజమానులకు అం జేశారు.ఈ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తాదులకు అన్నదాన వితరణ కార్యక్రమంను చేపట్టారు.

విద్యార్థులు,డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

గోనెగండ్ల, ఫి బ్రవరి 3, ప్రభాతవార్త : ప్రతి ఒక్క విద్యార్థి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అలాంటప్పుడే శారీకర, మానసిక వికాసం వస్తుందని గోనెగండ్ల సీఐ చంద్రబాబు, శక్తి టీమ్ ఏఎస్ఐ నటరాజ్,ఆదిలక్ష్మి అన్నారు. మంగళవారం గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో శక్తిటీమ్ సైబర్‌నేరాలు ,డ్రగ్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్నాయి కావున ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ద పెట్టాలని 10వ తరగతినే ఉన్నత విద్యకు పునాది లాంటిదని వారన్నారు.వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు.నేటి యువత మత్తుపదార్థులను వాడటం వల్ల వారి జీవితాలను ఇబ్బందుల్లోకి తీసుకువెలుతున్నారన్నారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్య వంతమైన జీవిత విదానాన్ని అవలంబించాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల నడవడికపై ప్రత్యేక శ్రద్ద ఉంచాలని కోరారు.డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు.డ్రగ్స్ ఒకవ్యక్తినే కాదు సమాజాన్ని,కుటుంబాన్ని నాశనం చేస్తుందని తెలిపారు.సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించారు. పీడీ జాకీర్‌హుసేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముచ్చిగిరి టిడిపి నాయకుడు రామన్న మృతి

: పరామర్శించిన పలువురు టిడిపి నాయకులు

పెద్దకడబూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : మండల పరిధిలో ముచ్చిగిరి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు డీలర్ రామన్న అనారోగ్యంతో మృతి చెందారు సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి కురులు మల్లికార్జున అలాగే మండల కన్వీనర్ జి మల్లికార్జున సీనియర్ నాయకులు దశరథ రాముడు వేరు వేరుగా పరామర్శించారు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సర్పంచ్ హనుమంతు సురేష్ మాజీ రేషన్ డీలర్ నాగప్ప బోయ రామాంజినేయులు మట్టి ఖర్చులకు 6000 ఆర్థిక సాయం చేశారు గ్రామంలో ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు

తిరుపాడులో శ్రీశైలం వెళ్లే భక్తులకు అన్నదానం

గడివేముల, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త; మండలంలోని తిరుపాడు గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుంచి పరమేశ్వరుడి అనుగ్రహంతో గ్రామ ప్రజల సహకారంతో శ్రీశైలంకు కాలినడకన వెళ్లే బభ్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లు కార్యనిర్వహణ సభ్యులు తెలిపారు. ఈ ఏడాది కూడా ఫిబ్రవరి 6వ తేదీ నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణ సభ్యులు బొమ్మన యుగంధర్‌రెడ్డి, బొమ్మన మురళీధర్‌రెడ్డి, బీవీఎన్ రాజు, శివ, సునీల్ మంగళవారం తెలిపారు. నంద్యాల, నందికొట్కూరు మార్గాల్లో వెళ్లే ప్రతి శివస్వాములు, భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

రెండు కారు షోరూంలో చోరీకి యత్నము

నంద్యాల, ఫిబ్రవరి 3,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల పట్టణ శివారుల్లో అళ్లగడ్డ రస్తాలో రెండు కారుషోరూంలో దొంగలు చోరీకి విపలయత్నము చేశారు. నంద్యాలో గత రాత్రి గుర్తుతెలియని దొంగలు అళ్లగడన వైపు ఉన్న ఉన్న ఒక కారుషోరూఐంలో ,కర్నూలు వైపు ఉన్న కారు షోరూంలో గుర్తు గుర్లత తెలియని దొంగలు ముఖానికి గుడ్డలు కట్టుకుని సెక్యూర్టి గార్డ్‌పై దాడి చేసినట్లు సమాచారము.

శిక్షణా కార్యక్రమాన్ని దళిత యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

హొళగుంద, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుందలోని ఎస్.బి.ఫంక్షన్ హాల్‌లో 10వ తేదీన జరిగే మూడు దశల శిక్షణా కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రతి దళిత యువతీ, యువకులు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సద్వినియోగం చేసుకోవాలని ప్రజా నాయకుడు చిన్నహ్యాట శేషగిరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మన భారతదేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ దళితుల్లో ఇంకా వెనుకబాటు, అసమానత కొనసాగుతూనే ఉంది. దానికి కారణాలు అనేకం ఉన్నాయి. దళిత జీవన విధానంలో ఇప్పటికే శాస్త్రీయమైన పద్ధతి, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం రాలేదన్నారు. ఒకప్పుడు దళితుల ఐక్యత, దేశ రాజకీయాల్లో చట్టాలనే మార్చగలిగింది. కానీ నేడు ఆ చైతన్యం క్రమంగా సన్నగిల్లిపోతోందన్నారు. ఈరోజు ఎక్కడ దళితులపై దాడులు జరిగినా మనపై కదలిక లేదు, ప్రశ్నించడం లేదు, పోరాటం లేదు, జీవించి ఉన్న శవాల్లా బతుకుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక సమాజం ఎంత ముందుకెళ్తుందో ఆ సమాజంలోని వ్యక్తులు ఎంత ఎదిగారన్న దానిపై ఆధారపడి ఉంటుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ కలలు కన్నది, ఆయన కోరుకున్నది భారతదేశంలో ప్రజాస్వామ్య సామాజిక న్యాయమే లక్ష్యమన్నారు. కానీ ఆ కలలు ఇప్పటికీ కలలుగానే మిగిలిపోయాయన్నారు. ప్రస్తుతం ఈ సమాజంలో కొందరు ఉత్తమమైన జీవితం జీవిస్తున్నారనేది ఎప్పుడైనా గమనించారని, మనమెందుకు ఇలా ఉన్నామన్న దానిపై ఆలోచించాలన్నారు. కష్టాలు, సమస్యలు, అవమానాలు మనకెందుకు, వారికి, మనకు తేడా ఏమిటి, ఆలోచించే విధానంలోనే తేడా ఉందన్నారు. మండలంలోని యువతీ, యువకులు ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మార్చి14న జాతీయ లోక్ అదాలత్

కర్నూల్ లీగల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ; జిల్లా న్యాయ ఉమ్మడి జిల్లాల లోని అన్ని కోర్టు ప్రాంగణములలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో కోర్టులలో ఉన్న సివిల్ కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ సంబంధమైన కేసులు,భూ సేకరణ కేసులు, రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, మున్సిపల్ టాక్స్ కేసులు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జి. కబర్థి ఆదేశాల మేరకు ప్రతి రోజు ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాలలో గల అన్ని కోర్టుల నందు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ జరుగుచున్నాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కక్షి దారులు తమ కేసులను ఈ ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్ లలో రాజీపూర్వకంగా పరిష్కరించుకోగలరని కోరారు. ముఖ్యంగా 10 సంవత్సరాల పైన పెండింగ్ లో గల సివిల్ కేసులను ఈ ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్ లలో పరిష్కరించుకోవాల్సిందిగా కక్షి దారులకు సూచించారు

ఆర్కే యాదవ్‌కు కీలక బాధ్యతలు

కర్నూలు సిటీ, ఫిబ్రవరి 3, ప్రభాతవార : భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ నూతనంగా ప్రకటించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కర్నూలు జిల్లాకు చెందిన యువజన నాయకుడు శ్రీ రాచ కొలుట్ల యాదవ్ (ఆర్కే యాదవ్)కు కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ పట్ల ఆయనకున్న విధేయత, ముఖ్యంగా యువతలో, యాదవ సామాజిక వర్గంలో ఆయనకున్న పట్టును గుర్తించిన పార్టీ అధినేత శ్రీ బోడె రామచంద్రయాదవ్, ఆయనను ఈ పదవికి ఎంపిక చేశారు.ఈ నియామకంపై ఆర్కే యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, "బిసివై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో నాకు స్థానం కల్పించిన మా నాయకుడు, స్ఫూర్తిప్రదాత శ్రీ రామచంద్రయాదవ్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ,మా పార్టీ నాయకులను అందరినీ కలుపుకొని,పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తాను. కర్నూలు జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి, బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలవడానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతాను" అని

అదరహో.. అనిపించిన మన ఊరు.. మన జాతర క్రీడా సంబరాలు

– క్రీడా పోటీలను తిలకించేందుకు తరలొచ్చిన జనం

కోడుమూరు,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః
కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి తిరుణాలను పరస్కరించుకొని మన ఊరు .. మన జాతర క్రీడా కమిటి ఆధ్వర్యంలో మూడు రోజైన మంగళవారం జరిగిన ఆటల పోటీలు అదరహో అనిపిస్తున్నాయి. స్థానిక తేరు బజారు వీధులల్లో మహిళలకు రంగవళ్లుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు భారీగా మహిళలలు పాల్గొని వారి చేతి కళను ప్రదర్శించుకున్నారు. అదే విధంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో పోటేళ్ల పోటీలు,వాలీబాల్,ఎద్దుల గిరక బండ లాగు పోటీలు ఎంతో రసవత్తరంగా సాగాయి. అదే విధంగా ఇప్పటి వరకు సాగిన గోనె సంచులు కట్టుకొని పరుగెత్తే పోటీలు, టెన్నీస్ పోటీలు కూడా కన్నుల పండగలా సాగాయి. వీటితో పాటు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు గత రెండు రోజుల నుంచి హోరా హోరీగా సాగాయి. ఈ పోటీలను స్థానిక పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడా కారులు ఇక్కడకు వచ్చి

పోటీలల్లో పాల్గొన్నాయి. ఈ పోటీలను కోడుమూరు సి.ఐ తబ్రేజ్,ఎస్.ఐ డి.వై స్వామిల నేతృత్వంలో సాగాయి. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న గ్రామీణ క్రీడలను తలికించేందుకు ప్రజలు భారీగా తరలొచ్చి ఆటలను తిలకిస్తున్నారు.

క్రీడా సంబరాలల్లో చివరి అంకం డాన్స్..

డాన్స్ హంగామా ః మన ఊరు మన జాతర క్రీడా సంబరాలల్లో చివరి అంకం డాన్స్ .. డాన్స్ పోటీల హంగామా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేం దుకు నిర్వహకులు సర్వం సిద్ధం చేశారు. ఈ కార్యక్రమాలల్లో విద్యార్థినీ,విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ పోటీలకు అందించే ప్రొత్సాహక బహుమతుల కోసం పట్టణంలోని ఆయా ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థుల ప్రతిభను చాటుకోనున్నారు. ఈ కార్యక్రమాలల్లో క్రీడా కమిటి సభ్యులు నర్రా నాగేశ్వరరావు,లాయర్ ప్రభాకర్, బలరామ్, దయకర్,డాక్టర్ షాకీర్,పెనుమాడ రమేష్,రాగూర్ క్రిష్ణయ్య,ఏకాంబరం,వెంకటేశ్వర్లు,శ్రీను,బాలక్రిష్ణయ్య, పెద్ద లక్ష్మయ్య,గోవిందు,సురేంద్ర,జయన్న,బుగిడే శ్రీను,గోవర్ధన్,వండ్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి నాయకుల అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది

- మాజీ మంత్రులు అంబటి, జోగి రమేష్‌ల ఇళ్లపై దాడులు చేసిన వారిని శిక్షించాలి
- మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, వైసీపీ యువ నాయకుడు

ఆదోనిటౌన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త; రాష్ట్రంలో కూటమి నాయకుల అరాచకాలకు అడ్డ దుపు లేకుండా పోయిందని, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, వైఎస్సార్సీపీ యువ నాయకుడు జయమనోజ్‌రెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి ఆయన టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సీఐ రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో ఆట్లాడారు. కూటమి పార్టీలో ఉన్న గూండాలు వైఎస్సార్సీపీ నేతల ఇళ్లపై దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నార న్నారు. తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందంటూ ఈ కూటమి ప్రభుత్వం వైఎస్సార్సీపీపై, పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి, సీబీఐ కోర్టు చార్జ్‌షీట్‌లో టీటీడీ లడ్డులో ఎలాంటి కల్తీ జరగలేదని సీబీఐ కోర్టు తీర్పునిచ్చిందన్నారు. ఆ తర్వాత ప్రజలను డైవర్ట్ చేసేందుకు కూటమి నాయకులు వైఎస్సార్సీపీ నేతలపై, ఇళ్లపై దాడులు చేస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతూ ఏకంగా ఇళ్లపై పెట్రోల్ బాంబులు వేఐడ్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నార న్నారు. తమ పార్టీ కార్యకర్తలు, నాయకులపై దాడులు జరుగుతున్నా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నిం చారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, చంద్రబాబు ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. 2029 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయం సాధించడం ఖాయమని, కూటమి ప్రభుత్వాన్ని సాగనంపుతారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటా మన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ

జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, ఆదోని పట్టణాధ్యక్షుడు బి.దేవా, సన్నీ, రాష్ట్ర అంగన్‌వాడీ సెక్రటరీ శ్రీలక్ష్మీ, రాష్ట్ర సెక్రటరీ అడ్వకేట్ జీవన్, లీగల్ సెల్ అధ్యక్షులు కురువ నాగరాజు, అడ్వకేట్ సబ్రేజ్, నాయకులు మల్లెల తాయన్న, ఉప్పరి నాగరాజు, ఉప్పరి నారాయణ, ఆరేకల్ వెంకటేశ్వర్‌రెడ్డి, రమేష్, ఇర్ఫాన్‌బాషా, ఆర్.వి.బాబు, బ్యాంకు మల్లి, చిన్న ఈరప్ప, చిన్న ఈరన్న, ఇంతియాజ్, వసీం, నరసింహులు, లక్ష్మీ, రామంజి, దానం ఈరన్న, రామకృష్ణ, నాగార్జున, కాజాబీ, కేకే లక్ష్మన్నబాబు, ఇంద్రనగర్ తాయన్న, తారానాథ్, ఉచ్చిరప్ప తదితరులు పాల్గొన్నారు

మన ఆస్తికి భరోసా కల్పించేందుకే రాజముద్రతో పాసుపుస్తకాలు

– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:
మన ఆస్తి మన హక్కు అనే భరోసా కల్పించేందుకే రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అనా న్నరు. మంగళవారం మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో 345 మంది రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత ప్రభుత్వంలో జగన్‌మోహాన్‌రెడ్డి మన ఆస్తుల మీద ఆయన బొమ్మ వేసుకోవడం వలన కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా కావడంమేకాకుండా మన ఆస్తి మనకు భరోసా లేకుండా చేశారని, రైతులు తమ ఆస్తులను నష్టపోకుండా టిడిపి అధినేత ఎన్నికలలో ఇచ్చిన హమీ మేరకు జగన్ బొమ్మను తొలగించి రైతులకు పూర్తి భరోసా కలిగించేందుకు రాజముద్రతో కూడిన రెవిన్యూ పట్టాదారు పాస్తుపుస్తకాలను ప్రభుత్వం అందజేస్తున్నదని, దీంతో మీ ఆస్తిపై మీకు పూర్తి భద్రత ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గ్రామంలోని టి.రాధమ్మ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ..15,800ల చెక్కును ఎమ్మెల్యే ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.శ్రీనువాసులు, డి.టి.సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పన్ను ఎగవేతదారులకు రెడ్ నోటీసులు

– నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్ ఆదేశం

కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః
నగరంలో ఏడాదికి పైగా నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించకుండా ఉన్న మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో నోడల్ అధికారులు, రెవిన్యూ విభాగ సిబ్బందితో పన్ను వసూలుపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను ఎగవేతను అరికట్టి ఆదాయ వనరులను బలోపేతం చేయడం లక్ష్యంగా బకాయిల వసూళ్ళను వేగవంతం చేయాలని తెలిపారు. దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీచేయాలని అధికారులను అదేశించారు. నోటీసులు అందుకొని పన్నులు సకాలంలో చెల్లించని వారి కుళాయి కనెక్షన్లు నిలిపివేయడం వంటి చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్నులు సమయానికి చెల్లించడం ప్రతిపౌరుడి బాధ్యత అని పేర్కొంటూ స్వచ్ఛందంగా బకాయిలు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషర్ ఆర్‌జివి కృష్ణ, డిపూ ్యటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఆర్‌వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, కార్యదర్శి నాగరాజు, ఎంఈ గిరిరాజ్ డిఈఈలు పవన్, కృష్ణలత, నరేష్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో విజయవంతం చేయాలి

– భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి
– ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః
అహోబిలం బ్రహ్మోత్సవాలను అన్నిశాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి సమిష్టికృషితో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. మంగళవారం అహోబిలంలోని టీటీడీ కళ్యాణమండపంలో ఈనెల 20 నుంచి అహోబిలంలో జరగనున్న శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన సమీక్ష సమావేశం అన్నిశాఖల అధికారులతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవస్థానం వారు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎండకాలం కావడంతో భక్తులు తాగునీటికి ఇబ్బంది పడకుండా అన్నిఏర్పాట్లు చేయాలన్నారు. అహోబిల క్షేత్రంలో భక్తులకు కనీస వసతులు కూడ లేవని తమదృష్టికి వచ్చిందని ఈబ్రహ్మోత్సవాల లోపల భక్తులకు అన్నివసతులు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల పర్యవేక్షణలో గట్టి నిఘా ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని అదేశించారు. అందరి సమిష్టి కృషితో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని ఆమె తెలిపారు. ఈసమావేశంలో అహోబిల మఠం సీఏవో విఎల్ఎన్ రామానుజన్, ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, రెవిన్యూ డివిజన్ అధికారి విష్ణువర్ధన్, అటవీ, రెవిన్యూ, విద్యుత్, పంచాయితీరాజ్‌లతో పాటు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

జగన్ హాయంలోనే.. ఎత్తిపోతల పదకం తెరమరుగైంది-గౌరు చరితారెడ్డి

: పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్ వద్ద ప్రాజెక్టుల సృష్టికర్త ఎన్టీఆర్ కాంస్య విగ్రహం- గిత్త జయసూర్య

జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :
జగన్ హాయంలోనే రాయలసీమ ఎత్తిపోతల పఏజకం తెరమరుగైందని పాణ్యం ఎమ్మెల్యే,నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు గౌరు చరితారెడ్డి అన్నారు. మంగళవారం పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్‌ను ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి,గిత్త జసూర్యలు సందర్శించారు. అనంతరం వారు రాయలసీమ ఎత్తిపోతల పఏజకాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పఏజకం పనులకు పర్యావరణ అనుమతులు లేవని ఎన్టీటీ పనులు నిలుదల చేయాలని స్టే ఇచ్చింది వైకాపా ప్రభుత్వం హాయంలో కాదని ప్రశ్నించారు. 2021 అగస్టు 7 వతేదిన ప్రాజెక్టు పనులు పూర్తిగా ఆపివేయాలని జగన్ ప్రభుత్వాన్ని ఆదేశించడం జరిగిందన్నారు. ఎన్టీటీ స్టే తరువాత మూడేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఎందుకు ప్రాజెక్టుపై మిన్నకుండిపోయారో ప్రజలకు సమాధనం చెప్పాలన్నారు. రాజకీయ కారణాలతో సీమ లిఫ్టను ప్రారంభించారని, అది తన హయంలోనే అటకెక్కినప్పటికీ.. చంద్రబాబును సీమ ద్రోహి అనడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

తన కోణంలో చేసిన వ్యూహాత్మక ప్రకటన ఆధారంగా జగన్ రోత మీడియా రచ్చ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా గిత్త మాట్లాడుతూ ప్రస్తుతం రాయసీమలో సాగునీటి కొరత లేదన్నారు. కాలువలు,జలాశయాలు, ఎత్తిపోతల పఏజకాల ద్వారా సాగునీరు అందుబాటులో వుందనా న్నరు. గత వైకాపా ప్రభుత్వం సాగునీటి పనులను నిలిపివేసి, ఇపుడు నిరసనలకు దిగడం విచారకరమన్నారు. కూటమి ప్రభుత్వం రూ.12,441 కోట్ల విలువైన సాగునీటి పనులను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్ వద్ద ప్రాజెక్టుల స ృష్టికర్త స్వర్గీయ నందమూరి తారకరామరావు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ద ృష్టికి తీసుకెళ్తామన్నారు. సీమ ద్రోహులైన వైకాపా నాయకుల మాటలు రైతులు నమ్మవద్దని, వైకాపా తలపెట్టిన చలో పోతిరెడ్డి పాడు కార్యక్రమానికి రైతులు, ప్రజలు ఎవ్వరు వెళ్ల వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్ర నాఏజరెడ్డి, రాష్ట్రయాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, డిసిసి చైర్మెన్ పరమేశ్వరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వరెడ్డి, జంగాల పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం శ్రీశ్రీశ్రీ అఖిలభారత కురువంశ నిత్యాన్నదాన సత్రానికి.. 60 క్వింటాళ్ల బియ్యం

కర్నూలు సీటీ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :
మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలం శ్రీశ్రీశ్రీ అ ఖిలభారత కురువంశ నిత్యాన్నదాన సత్రంలో అన్నదానం నిమిత్తం ఎమ్మిగనూరు శ్రీ భీరలింగేశ్వర వెల్ఫేర్ కమిటీ మరియు కురువ సంఘం ఆధ్వర్యంలో 60 క్వింటాళ్ల బియ్యం అందజేయడం జరిగింది. ఈ బియ్యాన్ని ఎమ్మిగనూరు మండలం చెన్నాపురం, ఎర్రకోట, గోనేండ్ల మండలం పిల్లిగుండ్ల, అల్వాల గ్రామాల నుంచి భక్తుల సహకారంతో సేకరించగా, మొత్తం 120 బియ్యం బస్తాలను ఈరోజు రెండు వాహనాల ద్వారా శ్రీశైలానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండలం కురువ సంఘం నాయకులు ఎర్రకోట అంపయ్య, ఉరుకుందు,

డిగ్రీ కాలేజ్ మద్దిలేటి సార్ మసీద్ పురం ఆంజనేయ్య, ఎర్రకోట వెంకటరాముడు,బాపురం వెంకటాయుడు, బోడబండ హనుమంతు, రాము,మెకానిక్ బీరప్ప. మల్లయ్య, మేకల మల్లయ్య,.వెంకటేశు,గార్లదిన్నె రామంజి, దైనందిన్నె ఈరన్న,ఎర్రకోట నాగేష గోనెగండ్ల మండలం కురువ సంఘము నాయకులు పిల్లిగుండ్ల నాగన్న, కి.రంగస్వామి,శ్రీను, రామకృష్ణ,. మద్దిలేటి సర్పంచు (బాషా), గోపాలు, నరసింహుడు,. బల రాముడు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కబ్జా ప్రయత్నం విఫలం..!

– షెడ్లు వేయడానికి యత్నించగా అడ్డుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్

ఎమ్మిగనూరు క్రైం, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :
ఎమ్మిగనూరు పట్టణంలోని మిలిటరీ కాలనీ పరిధిలోని సర్వే నెంబర్ 574కు సంబంధించిన చట్టబద్ధ యాజమాన్య స్థలాల్లో ఈరోజు పెద్ద రంగన్న అనే వ్యక్తి కొంతమందిని వెంటపెట్టుకొని అక్రమంగా షెడ్లు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే సదరు స్థల బాధితులు, ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ , అలాగే చేనేత నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ కామర్తి నాగేశప్ప , చేనేత జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ ఎంకె శివ ప్రసాద్ , ఎమ్మిగనూరు నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాలబండ నీలకంఠ సంఘటనా స్థలానికి చేరుకొని, పెద్ద రంగన్న అక్రమంగా షెడ్లు వేయడానికి చేసిన ప్రయత్నాన్ని తక్షణమే అడ్డుకున్నారు. స్థలాలకు సంబంధించి యజమానుల వద్ద చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ రికార్డులు, మున్సిపల్ పన్ను చెల్లింపుల ఆధారాలు స్పష్టంగా ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా భయభ్రాంతులకు గురిచేస్తూ కబ్జాకు పాల్పడే ప్రయత్నం చేయడం చట్టవిరుద్ధమని నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ అక్రమ కబ్జా ప్రయత్నంపై ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ వారికి అధికారికంగా ఫిర్యాదు చేయడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పెద్ద రంగన్నతో పాటు అతనికి సహకరిస్తున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చట్టబద్ధ యజమానుల హక్కులను

కాపాడేందుకు ప్రజాప్రతినిధులుగా తాము పూర్తిగా అండగా ఉంటామని, అక్రమ కబ్జాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మిగనూరు మండల కార్యదర్శి బోయ బజారి , మిట్టసోమపురం సర్పంచ్ నరసింహులు,నాయకులు బండారి యోహాన్, బనవాసి ఫారం రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

శ్రీ రేణుకా ఎల్లమాంబ రథోత్సవంలో.. అసౌకర్యాలు కలుగరాదు..

– ఎల్లమ్మ తిరునాళ్ల ఏర్పట్లుపై సమీక్ష సమావేశం..

కోసిగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :
కోసిగి ప్రాంతవాసులకు ఇలవేల్పు అయిన శ్రీ రేణుకాఎల్లమాంబ రథోత్సవంకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండమంచి వసతులను ఏర్పాటు చేయాలని మంత్రాలయం సొసైటి అధ్యక్షులు నల్లగౌను రామకృష్ణరెడ్డి అన్నారు.. ఈ నెల 7వ తేదికోసిగిలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ తిరునాళ్లకు సంబందించి ఆయా శాఖల అధికారులు,

గ్రామ పెద్దలు. నాయకులతో సమీక్షసమావేశాన్ని నిర్వహించారు..కోసిగి మేజరుగ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్లమాంబదేవి ఆలయ అర్చకులు, నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రామకృష ్ణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు..అలాగే కోసిగి ఎస్ఐరమేష్‌రెడ్డి, తహశీల్దార్ వేణుగోపాల్, ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డిలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రామకృష్ణరెడ్డి, తహశీల్దార్‌లు మాట్లాడుతూ ట్రాఫిక్, మంచినీరు, వైద్య, ఆరోగ్య సౌకర్యాలు, భక్తుల భద్రతలపై అధికారులు అప్రమత్తంగా ఉండాల న్నారు.. అనంతరం జాతర జరుగుతున ్న మైదా నంను, భక్తుల విడిది ప్రాంతాలను అధికారులతో కలసి ఆయన పరిశీలించారు..భక్తులసౌకర్యమే లక్ష్యంగా పనిచేసి ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో కోసిగి మండల టీడీపీ అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి, అర్లబండ సొసైటి అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, మాజీ జెడ్‌పిటిసితోవి రామకృష్ణ, వక్రాణి వెంకటేశ్వర్లు, సాతనూరు కోసిగయ్య, అరివిల్లు వీరేష్, సంజిపోగు రాజేష్, ఇంచార్జీ కార్యదర్శి రంగస్వామి,గోపాలరెడ్డి, ఎల్లమ్మదేవి ఆలయ అర్చకులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు..

మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితో తైవాన్ లక్స్‌షేర్ కంపెనీ ప్రతినిధులు

నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః ప్రతినిధిః
రాష్ట్రంలో ఫైబర్ నెట్ రంగంలో సరికొత్త సాంకేతికతలు, కొత్త ఉత్పత్తుల గురించి తైవాన్‌కు చెందిన లక్స్‌షేర్ కంపెనీ ప్రతినిధులు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి వివరించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్ అండ్ బి శాఖ కార్యాలయంలో రోడ్లు భవనాల పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ ్ధన్‌రెడ్డిని తైవాన్ లక్స్‌షేర్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ట్రిపుల్ ప్లే విత్ వై-ఫై ఓటీటీ వంటి అధునిక సేవల గురించి మంత్రికి వివరించారు. ఈపెట్టుబడుల ద్వారా స్థానికంగా దాదాపు 10 వేల మంది ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తిరుపతిలో ఎలక్ట్రా నిక్ క్లస్టర్‌లో ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రికి సంస్థ ప్రతినిధులు తెలిపారు.

కూడళ్ళ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

– నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, ఫి బ్రవరి 3, ప్రభాతవార్తః
నగరంలోని కూడళ్ళ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించి వాహన రాకపోకలు సులభతరం చేయడమే లక్ష్యంగా అవసరమైన ప్రాంతాల్లో కూడళ్లు ఏర్పాటు చేసి వాటిని అధునికంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా కమిషనర్ మంగళవారం శివాజీ మహారాజ్ చత్రపతి (వై జంక్షన్) కూడలిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని కూడళ్ళ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ కూడలిని రూ.54 లక్షల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. పనులను నాణ్యతతో గడువులోగ పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈకార్ యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డిసిపి వెంకటరమణ, డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టీఏఈ కాసీం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో గూండా రాజ్యం నడుస్తుంది-ఎమ్మెల్యే

ఆలూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:
రాష్ట్రంలో గూండా రాజ్యం నడుస్తున్నదని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి అన్నారు. మంగళవారం స్తానిక పోలీసు స్టేషన్ లో మాజీ మంత్రి అంబటి రాంబాబు, మరియు జోగి రమేష్ టిడిపి నాయకులు, రైడీ మూకలు దాడి చేయడంపై నిరసిస్తూ వెంటనే వారిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పావని, ప్రతిపక్ష నాయకుల ఇళ్ళపై దాడులు చేస్తుంటే పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని. తిరుపతి లడ్డు కల్తీ జరగలేదని అని తెలిసి చంద్రబాబు డైవర ్సన్ పాలిటిక్స్‌కు తెరలేపారని, టిడిపి గూండాలు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో రాష్ట్రంలో రాష్ట్రపతి పలన ఉండాలని ప్రజలు కోరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పార్టీ మండల కన్వీనర్ మల్లికార్జున, అరికేరి వెంకటేశ్వర్లు, పోతప్ప, భాస్కర్‌నాయుడు తదితరులుపాల్గొన్నారు.